ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 15-10.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రం రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని నమోదు చేసిందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
2. అంతర్గత భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజీలేని విధానం వలన 2026 మార్చి నాటికి నక్సలిజం పూర్తిగా నిర్మూలనవుతుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
3. రాబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక దశాబ్ద కాలం నాటి అభివృద్ధి, రెండేళ్ల నిరంకుశ పాలన మధ్య జరిగే యుద్ధమని BRS వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు అబివర్ణించారు.
4. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ క్రీడల అభివృద్ధికి జాతీయ క్రీడా పాలన ముసాయిదాపై ప్రజల నుంచి అభిప్రాయాన్ని ఆహ్వానిస్తోంది.

-------------------

**PROCUREMENT**

ఈ ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరగ్గా ధాన్యం కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. 2025 ఖరీఫ్‌లో రాష్ట్రం 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని నమోదు చేసింది, ఇది ఒకే సీజన్‌లో అత్యధికం. కాగా రైతుల నుండి ఉత్పత్తులను సజావుగా కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వరి సేకరణకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి

తెలుసుకున్నారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరి కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన ఆదేశించారు.

**PN**

----------------------------

**BANDI**

మహారాష్ట్రలోని గడ్చిరోలిలో సీనియర్ మావోయిస్టు నాయకుడు మల్లోజుల వేణుగోపాల్ రావు తన కేడర్‌కు చెందిన 60 మంది సభ్యులతో కలిసి లొంగిపోవడం నక్సలిజంపై దేశంలో జరుగుతున్న పోరాటంలో ఒక ప్రధాన మలుపు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో అమలు చేస్తున్న బలమైన, ఫలితాల ఆధారిత, సమయానుకూల వ్యూహం విజయవంతమైందని సామాజిక మాధ్యమ పోస్టులో బండి సంజయ్ పేర్కొన్నారు. మార్చి 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలనే కేంద్ర హోంమంత్రి లక్ష్యం నెరవేరబోతోందని, అంతర్గత భద్రత పట్ల ప్రభుత్వం రాజీలేని విధానం స్పష్టమైన ఫలితాలను ఇస్తోందని ఆయన అన్నారు.

**DESK**

-----------------------

**NOMINATION**

రాబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక దశాబ్ద కాలం నాటి అభివృద్ధి, రెండేళ్ల నిరంకుశ పాలన మధ్య యుద్ధమని BRS వర్కింగ్ ప్రెసిడెంట్ KT రామారావు అభివర్ణించారు. BRS అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి ముందు మీడియా ప్రతినిధులను ఉద్దేశించి తారక రామారావు మాట్లాడుతూ, ఈ ఉప ఎన్నిక వ్యక్తుల మధ్య పోరాటం కాదని, పారదర్శక పాలన, అవినీతి పరిపాలన మధ్య పోరాటం అని, BRS రైతు అనుకూల పాలన, కాంగ్రెస్ రాబందుల పాలన మధ్య పోరాటం అని అన్నారు. ఉప

ఎన్నికను BRS పునరాగమనానికి, తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తిరిగి అధికారంలోకి రావడానికి తొలి అడుగు అని ఆయన పేర్కొన్నారు.

**MIDDAY**

---------------------------

**SVP ACADEMY**

ఈ నెల 17న హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో జరిగే పాసింగ్ అవుట్ పరేడ్‌లో 65 మంది మహిళా అధికారులు సహా మొత్తం 190 మంది ఆఫీసర్ ట్రైనీలు పాల్గొంటారు. శిక్షణ పొందిన వారిలో నేపాల్, భూటాన్, మాల్దీవులకు చెందిన 16 మంది విదేశీ అధికారులు ఉన్నారు. 77వ రెగ్యులర్ రిక్రూట్స్ బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలు అకాడమీలో ప్రాథమిక కోర్సు శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ మీడియాతో మాట్లాడుతూ... పాసింగ్ అవుట్ ఆఫీసర్లలో మహిళల శాతం ప్రతి సంవత్సరం పెరుగుతోందని అన్నారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరి కవాతును సమీక్షించి, ప్రొబెషనర్లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉత్తమ ఆఫీసర్ ట్రైనీగా ఎంపికైన అంజిత్ ఎ నాయర్ కవాతుకు నాయకత్వం వహిస్తారు. అంజిత్ నాయర్ ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ...

**(S/B- అంజిత్ ఎ నాయర్)**

ఉత్తమ అవుట్‌డోర్ ప్రొబేషనర్, ఉత్తమ మహిళా ప్రొబేషనర్ కీర్తి యాదవ్ కూడా ఆకాశవాణితో మాట్లాడారు.

**(SB- కీర్తి యాదవ్)**

**MSL**

-------------------------

**జోగులాంబ గద్వాల జిల్లా**

జోగులాంబ గద్వాల జిల్లాలో జాతీయ ఆయిల్ మిషన్ పథకం కింద రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వం కలిగిన 150 మంది రైతులకు గిర్నార్ -5 రకం 244 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను వ్యవసాయ అధికారి రవికుమార్ ఉచితంగా పంపిణీ చేశారు. ఇటిక్యాల మండలంలోని చాగాపురం, సాతార్ల, వావిలాల,బుడ్డారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన రైతులకు ఈ విత్తనాలను అందించారు.

**పీటీసీ - జోగులాంబ గద్వాల**

-------------------------

**SRIDHAR BABU**

బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డాయని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు ఆరోపించారు. ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన మంత్రితో ముఖా ముఖి కార్యక్రమంలో శ్రీధర్ బాబు ప్రజలతో నేరుగా మాట్లాడి, ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం ఈ చిన్న పాటి ప్రజా సంభాషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**PN**

--------------------------------

**CHILD**

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (TGSCPCR) ఈరోజు సైదాబాద్‌లోని ప్రభుత్వ బాలల గృహంలో సమగ్ర తనిఖీ, విచారణ నిర్వహించింది, అక్కడ నివసిస్తున్న పిల్లల జీవన స్థితిగతులు, సంక్షేమం, భద్రతను పరిశీలించింది. ఇటీవల హోం సూపర్ వైజర్ అక్కడి ఆరుగురు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెలువడడంతో కమిషన్ బాలల గృహాన్ని సందర్శించింది.

**PN**

------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ సుభాషిణి ఆకాశవాణితో మాట్లాడుతూ....

**బైట్ డాక్టర్ సుభాషిణి**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

---------------------------------

**జగిత్యాల జిల్లా**

జగిత్యాల జిల్లా వ్యాధుల వ్యాప్తిని తగ్గించడానికి - రోగి భద్రతను కాపాడేందుకు చేతుల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని , సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఆకాశవాణితో మాట్లాడారు.

**పీటీసీ - జగిత్యాల**

------------------------

## SPORTS

జాతీయ క్రీడా పాలన చట్టం 2025 కింద జాతీయ క్రీడా పాలన నియమాల ముసాయిదా మూడు సెట్లపై అభిప్రాయాలను తెలపాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రజలను ఆహ్వానించింది. . జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 అమలును సులభతరం చేయడానికి ఈ నియమాలను రూపొందించారు. క్రీడా సంస్థల పాలనలో సవాళ్లు, అడ్డంకులను పరిష్కరించడం, దేశంలో క్రీడల పాలన ప్రోత్సాహానికి సమగ్ర చట్రాన్ని ఏర్పాటు చేయడం ఈ

చట్టం లక్ష్యంగా ఉంది. వచ్చే నెల 14వ తేదీలోపు ముసాయిదా నియమాలపై సామాన్య ప్రజలు, సంబంధిత భాగస్వాముల నుండి మంత్రిత్వ శాఖ అభిప్రాయాలను ఆహ్వానించింది.

**NSD**

-------------------------

**మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరాన కొలుపై ఉన్న శ్రీ పద్మాల్పురి కాకో అమ్మవారి దండారి ఉత్సవాల సందర్భంగా గోడ పత్రికను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి ఆవిష్కరించారు... ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవం శ్రీ పద్మాల్పురి కాకో అమ్మవారి ఆలయం వద్ద జరిగే దండారి ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

**పీటీసీ - మంచిర్యాల**

-----------------------------



**<u>BAN:</u>** The Election Commission of India (ECI) has imposed a ban on the conduct and publication of exit polls in connection with the Jubilee Hills Assembly Constituency bye-election between November 6 and 11. The District Election Officer and GHMC Commissioner RV Karnan, in a press release issued today said that as per the Commission’s notification, the restriction extends to television, radio, newspapers, social media platforms, and all digital or online channels. Any violation of this directive will attract penal action under Section 126A of the Representation of the People Act, 1951. PN 8

**NOMINATION:** BRS working president KT Rama Rao termed the upcoming Jubilee Hills Assembly by-election a battle between a decade of development and two years of tyranny, referring to BRS and the Congress party's rule respectively. Addressing mediapersons before BRS candidate Maganti Sunitha Gopinath filed her nomination papers, Rama Rao said the bypoll was not a fight between individuals, but between transparent governance and corrupt administration, between a pro-farmer rule of the BRS and a vultures' regime of the Congress. He called by-election a first step of the comeback of the BRS and beginning of former Chief Minister Chandrashekhar Rao's return to power in Telangana. Sunitha along with her children and party senior leaders including Taraka Rama Rao, senior leaders Talasani Srinivas Yadav, T Padma Rao Goud and others accompanied her to Shaikpet MRO office where she filed two sets of nominations. MIDDAY 12

**SRIDHAR BABU:** Telangana IT Minister D Sridhar Babu alleged that both the BJP and BRS were involved in vote theft. At the 'Face-to-Face with Ministers' programme held at Gandhi Bhavan today, Minister Sridhar Babu interacted directly with the public, received grievances, and instructed officials of the respective departments to take immediate steps for their resolution. The weekly public interaction is being organised every Wednesday as per the directions of TPCC President and MLC Mahesh Kumar Goud. Speaking to the media later, Sridhar Babu accused both the parties of undermining the democratic process. He alleged that the BRS, while in power before the last Assembly elections, had manipulated voter lists. He expressed confidence in the Congress's prospects in the upcoming Jubilee Hills by-election. PN 11



**CANDIDATE:** The Bharatiya Janata Party (BJP) has officially declared Lankala Deepak Reddy as its candidate for the Jubilee Hills Assembly by-election in

Telangana. The BJP’s central leadership has endorsed Deepak Reddy’s name today. In the 2023 Assembly polls, Reddy contested from the same constituency, polling 25,866 votes (14.11% share) and clinching the third place.PN 5

**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar today said the surrender of senior Maoist leader Mallojula Venugopal Rao along with 60 members of his cadre in Gadchiroli in Maharashtra, marks a major turning point in the country’s fight against Naxalism. In a post on social media platform X, Bandi Sanjay said the yesterday’s surrender reflects success of strong, result-oriented and time-bound strategy being implemented under leadership of Union Home Minister Amit Shah. He said Union Home Minister’s goal of achieving eradication of Naxalism by March 2026 is taking shape, as the government’s uncompromising approach toward internal security is producing tangible results. He urged remaining Maoist cadres to lay down their weapons and surrender. DESK 10

**PROCUREMENT:** The Telangana Government is gearing up for purchase of food grain which witnessed a record production during the Kharif season. The State registered 148.03 lakh metric tonne production in Kharif of 2025, being highest in a single season. State Civil Supplies Minister Uttam Kumar Reddy directed officials concerned to take all steps for ensuring smooth purchase of the produce from farmers. The Minister, accompanied by Agriculture Minister Tummala Nageswara Rao and Chief Secretary Ramakrishna Rao, enquired about the steps being taken for procurement of paddy with district collectors through a video conference today. He directed the officials, especially those at the field level, to be on alert and keep in view the previous experiences in the purchase of paddy. The Minister said the Government was prepared to ensure minimum support price (MSP) along with assured bonus of 500 rupees a quintal for fine rice. PN 12

**WEATHER:** Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana over the next five days. The

Meteorological Centre said in its daily weather report, that the Southwest monsoon remained weak over Telangana, with rain occurring at one or two places in the state during the past 24 hours, the report added. PN 5

-



**CM-TRIBUTES:** Former President and Bharat Ratna Dr A P J Abdul Kalam birth anniversary is being celebrated today. Chief Minister Revanth Reddy today paid floral tributes to the portrait of Dr A P J Abdul Kalam at his residence in Jubilee Hills in Hyderabad. Minister Ponguleti Srinivasa Reddy, Chief Minister's Advisor Vem Narender Reddy, MPs Raghuveer Reddy and Chamala Kiran Kumar Reddy, and others also participated in programme. PN 6

**SVP ACADEMY:** A total of 190 officer trainees including 65 women officers will take part in the passing out parade to be held at the Sardar Vallabhbhai Patel National Police Academy in Hyderabad on 17th of this month. The trainees include 16 foreign officers from Nepal, Bhutan, and Maldives. The 77th Regular Recruits (RR) batch of Indian Police Service officer trainees have completed basic course training at the academy. Briefing the media, Academy Director Amit Garg said the percentage of women among the passing out officers, is increasing year by year. He said, Director General Border Security Force, Daljit Singh Chawdhary, will review parade and address the probationers. Anjit A Nayar, who has been adjudged as Best Officer Trainee, will be leading the parade on the day. Speaking to Akashvani News, Nayar said Academy training has taught to be collective beside skills. **(S/B- Anjit A Nayar)** Best Outdoor Probationer and best lady probation officer Kirthi Yadav also spoke to Akashvani. **(SB- Keerti Yadav**)MSL 13

**CHILD:** The Telangana State Commission for Protection of Child Rights (TGSCPCR) today conducted a comprehensive inspection and enquiry at the Government Children's Home in Saidabad, to assess the living conditions, welfare,

and safety of the children residing there. The commission visited children's home after Home supervisor sexually assaulted six children of the home. During the visit, the Commission members interacted closely with children and the Home personnel. The inspection was aimed at ensuring the protection of child rights and compliance with all relevant standards governing children's homes. Based on its observations and interactions, the TGSCPCR is preparing a detailed report containing findings and recommendations, which will be submitted to the Secretary of Women and Child Welfare for further action, an official statement said. PN 11



**HYDRAA:** HYDRAA today removed large-scale encroachments in Rajendranagar mandal, reclaiming valuable government land. According to officials, Hydraa cleared illegal structures from four park areas in Janachaitanya Layout Phases I and II located in Budwel–Upparapally villages. The recovered land measures 19,878 square yards, valued at over 139 crore rupees. After residents complained to HYDRAA on encroachments, a joint inspection with Revenue and Municipal authorities was conducted and action was taken. PN 7

**SPORTS:**The Union Ministry of Youth Affairs and Sports has invited public feedback on three sets of Draft National Sports Governance Rules under the National Sports Governance Act, 2025. These Rules have been formulated to facilitate the implementation of the National Sports Governance Act, 2025. The act aims to address the challenges and impediments in the governance of sports bodies and to establish a comprehensive framework for governance and promotion of sports in country. The Ministry invited feedback and comments from general public and concerned stakeholders on draft rules before 14th of next month.NSD

**HEADLINES**

1. State registers record food grain production in Kharif season. Civil Supplies Minister Uttam Kumar Reddy directs officials concerned to take all steps for smooth purchase of produce from farmers.
2. Union Minister Bandi Sanjay says Union government's uncompromising approach toward internal security is producing results of achieving eradication of Naxalism by March 2026.
3. A total of 190 officer trainees to take part in the passing out parade to be held at the Sardar Vallabhbhai Patel National Police Academy in Hyderabad on Friday.
4. Union Ministry of Youth Affairs and Sports invites public feedback on Draft National Sports Governance Rules.

**ORDER-** PROCUREMENT – BANDI – SVP ACADEMY – NOMINATIONS – CANDIDATE –**BREAK -** SRIDHAR BABU – CM TRIBUTES – SPORTS - CHILD - WEATHER – BAN – HYDRAA – OTHER ITEM IF ANY…